# 20A సిటీ బస్సును పునరుద్ధరించాలి

04.06.2023 న హెచ్ బీ కాలనీ లాస్ట్ బస్సు స్టాప్ వద్ద 20A సిటీ బస్సును పునరుద్ధరించాలని డిమాండు చేస్తూ వార్వా నివాస్ మరియు హెచ్ బీ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కలిసి నిరసన ప్రదర్శన నిర్వహించారు. కరోనా సమయంలో ఈ బస్సును రద్దు చేశారు. రెసిడెంట్స్ ఎక్కువగా ఉండే ఈ ప్రాంత ప్రజలకు ప్రతీ అవసరానికి ఈ సిటీ బస్సు చాలా ఉపయోగకరంగా ఉండేది. ఈ బస్సును రద్దు చెయ్యడం వలన జగదాంబ పూర్ణా మార్కెట్, ఒన్ టౌన్ ప్రాంతాలకు పోవడానికి సిటీ బస్సు సౌకర్యం లేకుండా పోయింది. బస్సులో రు.10/- లకు జగదాంబ కు వెళ్ళవచ్చు. కానీ, బస్సు లేకపోవడం వలన ఇదే ప్రయాణానికి రూ.40/- లు ఖర్చు చెయ్యవలసి వస్తున్నది.

గతంలో APSRTC లో RM(Operations) ను కలిసి వినతిపత్రం సమర్పించాము. కానీ, బస్సులు ఖాళీ గా నడుస్తున్నాయని RTC వారు వింతైన వాదనలు చేస్తున్నారు. జనాభా పెరుగుతున్నది. ప్రజల అవసరాలు పెరుగుతున్నాయి. సిటీ బస్సులు లేనందువలన ప్రజలు ఇతర వాహనాల్లో వెళ్తున్నారు. అంతే గానీ, బస్సు అవసరం లేక కాదు. కనీసం రద్దీ గా ఉండే సమయంలోనైనా, రూటు దూరం పెంచయినా 20A  బస్సును నడప వలసిన ఆవశ్యకత ఉన్నది. సామాజిక సదుపాయాలను లాభార్జన తో ముడి పెట్టడం సరైనది కాదని APSRTC అధికారులు గుర్తించాలి. సిటీ బస్సు దొరుకుతుంది అనే నమ్మకం కలిగితే సిటీ

బస్సులు ఎక్కేవారు పెరుగుతారు. ఖర్చుకు తగిన ఆదాయం కూడా వస్తుంది. కాబట్టి, రద్దు చేసిన రూట్లలో తిరిగి బస్సులను నడపడానికి తగిన చర్యలు తీసుకోవాలని APSRTC వారికి విజ్ఞప్తి చేశారు. 20A సిటీ బస్సును తక్షణమే పునరుద్ధరించాలని డిమాండు చేశారు.

ఈ కార్యక్రమంలో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు నరవ ప్రకాష్ రావు, MLC గా పోటీ చేసిన డా. K రమాప్రభ, వార్వా ప్రధాన కార్యదర్శి బి బి గణేష్, మద్దిలపాలెం కార్యదర్శి KM కుమార్ మంగళం, హెచ్ బీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బుగత సత్యనారాయణ, K సత్యవతి, కె దేముడు, జి మధు, కూర్మేష్, జి వి రమణ, బి రాజు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం

# 20ఎ సిటీ బస్సును పునరుద్ధరించాలి

**వార్వా, నివాస్**

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : 20ఎ సిటీ బస్సును పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ వార్వా, నివాస్, హెచ్‌బి కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఆదివారం హెచ్‌బి.కాలనీ లాస్ట్ బస్సు స్టాప్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వార్వా, నివాస్ ప్రతినిధులు మాట్లాడుతూ, కరోనా సమయంలో ఈ బస్సును రద్దు చేశారని తెలిపారు. రెసిడెంట్స్ ఎక్కువగా ఉండే ఈ ప్రాంత ప్రజలకు ఈ సిటీ బస్సు చాలా ఉపయోగకరంగా ఉండేదని, దీన్ని రద్దు చెయ్యడం వలన జగదాంబ పూర్ణా మార్కెట్, వన్ టౌన్ ప్రాంతాలకు వెళ్లేందుకు సిటీ బస్సు సౌకర్యం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. బస్సు లేకపోవడంతో జగదాంబ తదితర ప్రాంతాలకు వెళ్లేందకు రూ.40 ఖర్చు చేయాల్సి వస్తోందని తెలిపారు. గతంలో ఆర్‌టిసి ఆర్ఎంను కలిసి వినతిపత్రం సమర్పించామని, బస్సులు ఖాళీగా నడుస్తున్నాయని వింత వాదనలు చేస్తున్నారని చెప్పారు. కనీసం రద్దీగా ఉండే సమయంలోనైనా, రూటు దూరం పెంచయినా 20ఎ బస్సును నడపాలని కోరారు. సామాజిక సదుపాయాలను లాభార్జనతో ముడి పెట్టడం సరికాదని ఆర్‌టిసి అధికారులు గుర్తించాలని కోరారు. రద్దు చేసిన రూట్లలో తిరిగి బస్సులను నడపడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు నరవ ప్రకాశరావు, డాక్టర్ కె.రమాప్రభ, వార్వా ప్రధాన కార్యదర్శి బిబి.గణేష్, మద్దిలపాలెం కార్యదర్శి కెఎం.కుమారమంగళం, హెచ్‌బి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బుగత సత్యనారాయణ, కె.సత్యవతి, కె.దేముడు, జి.మధు, కూర్మేష్, జివి.రమణ, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.



నిరసన ప్రదర్శన చేస్తున్న వార్వా, నివాస్, హెచ్‌బి.కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

Scanned with CamScanner


Xclusive Store
నా డ్రింక్
డ్యూ
ఇంక
మీది కూడా
KARACHI
SWEETS
కరాచి స్వీట్స్
VARWA
వార్వా
నివాస్
విశాఖపట్నం అపార్ట్‌మెంట్ రెసిడెంట్స్
వెల్ఫేర్ అసోసియేషన్
గ్రేటర్ విశాఖ రెసిడెంట్ కాలనీ
అసోసియేషన్స్ ఫెడరేషన్


డ్యూ
ఇంక
మీది కూడా
Xclusive Store
సెవెన్ హిల్స్ మెడికల్స్ &
జనరల్ స్టోర్స్
వార్వా
నివాస్
విశాఖపట్నం అపార్ట్‌మెంట్ రెసిడెంట్స్
వెల్ఫేర్ అసోసియేషన్

# Resume city bus service, residents urge RTC officials

**The Hindu Bureau**
VISAKHAPATNAM

Members of HB Colony Residents Welfare Association and Visakhapatnam Apartment Resident Welfare Association (VARWA) staged a protest demanding that the Andhra Pradesh State Road Transport Corporation (APSRTC) officials resume city bus 20A service immediately.

General Secretary of VARWA B.B. Ganesh said that the scores of HB Colony residents used to depend on the 20A bus service to reach Jagadamba, Poorna Market and One Town areas. This was one of the convenient buses for the locals. But the bus service was stopped since COVID-19. He said that though they have given representations to RTC officials a number of times, they claimed that the occupancy ratio is not good."When city buses are not properly available with good frequency, the locals would chose other modes of transport. The RTC officials introduce the bus services at least in peak hours," the members said, during the protest.

B. Satyanarayana and K. Satyavathi from HB Colony Residents Welfare Association, Narava Prakash Rao from Vizag Film Society and others were present.

Scanned with CamScanner